పాఠశాలలో డివైఇఒ ఆకస్మిక తనిఖీ

రికార్డులు పరిశీలిస్తున్న డివైఇఒ

ప్రజాశక్తి - ఆత్రేయపురం

మెర్లపాలెం జడ్‌పి హైస్కూల్ పాఠశాలను కొత్తపేట, రామచంద్రపురం డివైఇఒ పి.రామలక్ష్మణమూర్తి గురువారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. టెన్త్ బయలాజికల్ సైన్స్ పరీక్షకు సన్నద్ధం అవుతున్న విద్యార్థులకు తగిన సూచనలు చేశారు. విద్యార్థులకు చదువు విలువ దాని పట్ల శ్రద్ధ కలిగించే అనేక విషయాలను గురించి సూచ నలు ఇచ్చారు .మెర్లపాలెం పాఠశాలలోని జాతీయ రాష్ట్రస్థాయి క్రీడా పోటీలలో పాల్గొన్న మరియు మెరిట్ సాధించిన విద్యార్థులను శాలువాతో సత్కరించి ఆయన అభినందించారు.

చేనేత సమస్యల పరిష్కారానికి కృషి

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ప్రజాశక్తి - అమలాపురం

చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పాలకుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు అన్నారు. సిపిఎం డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మార్చి 25 నుంచి 28 వరకూ ప్రజా చైతన్య యాత్ర నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా మూడవ రోజు గురువారం అమలాపురం రూరల్ వన్నె చింతలపూడి జై భీమ్ నగర్ పర్యటించారు. ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కామ్రేడ్ వి.శ్రీనివాసరావు మాట్లాడుతూ చేనేతను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయి. కష్ట నష్టాలతో కొట్టుమిట్టాడుతు న్నాయన్నారు. చేనేత ఒక కళ .నేత నేసే కార్మికుడు ఓ కళాకారుడు. పాలకులు చేనేతను విస్మరిస్తున్నారని అన్నారు. గత వైసిపి ప్రభుత్వం లో నేతన్న నేస్తం కింద ఏడాదికి చేనేత కార్మికులకు రూ. 24 వేలు ఇచ్చేదన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో నేత కార్మికుల సంక్షేమానికి తీసుకున్న చర్యలు లేవన్నారు. చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఈ సందర్భంగా నేత కార్మికులు తాము పడుతున్న కష్టాలను సిపిఎం బృందానికి వివరించారు. అనంతరం చేనేత కార్మికుల మగ్గాలను వారు నేత నేసే విధానాన్ని తెలుసుకున్నారు. అమలాపురం రూరల్ వన్నె చింతలపూడి జై భీమ్ నగర్‌లో ఆక్రమణకు గురైన దళిత శ్మశాన వాటికను సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు సందర్శించారు. ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో దళిత శ్మశాన వాటికలకు ప్రభుత్వం స్థలం కేటాయించాలన్నారు. దళిత శ్మశాన వాటిక వెంటనే సర్వే చేసి రాష్ట్ర ప్రభుత్వం భూమిని కొనుగోలు చేసి దళితులకు శ్మశాన వాటిక కేటాయించాలన్నారు. దళితులకు కనీసం

విలసవిల్లిలో చేనేత మగ్గాలను పరిశీలిస్తున్నమాట్లాడుతున్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు, పార్టీ నాయకులు

శ్మశానం వాటిక కూడా లేకుండా కబ్జా చేస్తున్నారన్నారు.ఈ యాత్రలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి .శ్రీనివాసరావుతో పాటు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి.బలరాం, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆంధ్ర మాల్యాద్రి, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు పాల్గొన్నారు. అలాగే భీమనపల్లి కెఎఫ్‌డబ్ల్యు కాలనీలోను, నంగవరంలోను బృందం పర్యటించి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరారు. రోజురోజుకూ నిత్యావసర వస్తువులు రేట్లు విపరీతంగా పెరిగిపోతున్నాయని, పేదల ఆదాయం మాత్రం పెరగటం లేదని అన్నారు. పేదలు తమ సమస్యలు పరిష్కారం కోసం ప్రభుత్వ అధికారులను రాజకీయ నాయకులను నిలదీయాలని ఆయన అన్నారు. కేవలం ఎన్నికల సమయంలోనే రాజకీయ నాయకులు అమలు కానీ హామీలు ఇవ్వడం ఎన్నికలు అయ్యాక ముఖం చాటేయడం సర్వసాధారణం అయిపోయిందని ప్రజల తరఫున సిపిఎం నాయకులు మాత్రమే పోరాడుతున్నారని ఆయనకు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు టి.నాగ వరలక్ష్మి, ఎన్.బలరాం, జి.దుర్గాప్రసాద్ సిపిఎం ర్టీ నాయకులు పీతల రామచంద్రరావు, తాడి శ్రీరామమూర్తి, కె.గోపాల్, జి.సిద్ధార్థ, ఎస్ఎఫ్ఐ నాయకులు కె.ప్రణీత్ సాయి, చైతన్య, అశోక్ ప్రజాసంఘాల నాయకులు, సిపిఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అమలాపురం కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహిస్తున్న పాస్టర్లు, పాల్గొన్న సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు

ప్రవీణ్ మృతిపై విచారణ చేయాలి

- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి. శ్రీనివాసరావు
- కలెక్టరేట్ వద్ద క్రైస్తవుల నిరసన ప్రదర్శన

ప్రజాశక్తి - అమలాపురం

పాస్టర్ ప్రవీణ్ మృతి వెనక సంఘటనలను రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి ప్రవీణ్ కుటుంబ సభ్యులకి న్యాయం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దళితులు చర్చిలు క్రైస్తవులపై జరుగుతున్న దాడులను అరికట్టాలని మతసామరస్యం కాపాడాలని ఆయన అన్నారు. పాస్టర్ ప్రవీణ్ మృతికి నిరసనగా అమలాపురం పాస్టర్లు పాదయాత్ర నిర్వహించారు. స్థానిక గడియారం సెంటర్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీగా నిర్వహించిన పాదయాత్రలో శ్రీనివాసరావు పాల్గొని క్రైస్తవులకు తమ మద్దతు తెలియజేశారు. జిల్లావ్యాప్తంగా పాస్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో గడియార స్తంభం సెంటర్ నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు గురువారం భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ కార్యాలయం వద్ద అమలాపురం ఎంఎల్ఎ అయితాబత్తుల ఆనందరావు మాట్లాడుతూ జరిగిన సంఘటన చాలా దురదృష్టకరమన్నారు. అయితే అది ప్రమాదమా లేక హత్యా అనేది పోలీసులు త్వరలోనే తేలుస్తారని అన్నారు. ఇప్పటికే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా తీశారని రాష్ట్ర హోం మంత్రి అనిత కూడా ఈ విషయంలో చాలా సీరియస్‌గా దర్యాప్తు ఆదేశించారని ఆనందరావు తెలిపారు. మెట్ల రమణబాబు మాట్లాడుతూ పూర్తి విచారణ జరిపిన తర్వాత ప్రభుత్వం తీసుకోవాల్సిన చర్యలు ఖచ్చితంగా తీసుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రవీణ్ మరణం వెనుక దాగి ఉన్నట ువంటి వ్యక్తులను బయటకు తీసి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అనేక కుటుంబాలను ఆదుకుంటున్న ప్రవీణ్ హత్య వెనుక కుట్రలు, కుతంత్రాలను బయటకు తీయాలని క్రైస్తవ సంఘ నాయకులు పెద్దలు పాస్టర్లు డిమాండ్‌చేశారు. ప్రవీణ్ మృతి వెనక జరిగిన సంఘటనపై పూర్తి విచారణ జరిపించాలని కలెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు కార్లు డేవిడ్ కొమాన్ పల్లి, అసోసియేషన్ సెక్రటరీ యహోషువ, రాజ్ కుమార్, ఎర్నెస్ట్ తాతపూడి, యువ నాయకుడు కుంచే రమణారావు, ప్రభుదాస్, గుంట్రు జయరాజు, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు, సిపిఎం జిల్లా కన్వీనర్ కారెం వెంకటేశ్వరరావు, పొలమూరి మోహన్ బాబు తదితరులు పాల్గొని మద్దతు పలికారు.

వికాస ఆధ్వర్యంలో జాబ్ మేళా

ప్రజాశక్తి - అమలాపురం

హైదరాబాదులోని తుక్కుగూడకు చెందిన పాక్స్ కాన్ కంపెనీలో అసెంబ్లింగ్ ఆపరేటర్ పోస్టులకు గురువారం వికాస ఆధ్వర్యంలో కంపెనీ మానవ వనరుల అధికారుల ద్వారా యువతకు జాబ్ మేళా నిర్వహించారని కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ తెలిపా రు. ఈ జాబ్ మేళాలో ఎంపికైన 16 మంది అభ్యర్థులకు స్థానిక కలెక్టరేట్ నందు కలెక్టర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా ఉద్యోగ నియామకపు ఉత్తర్వులను అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతీ యువకుల పాలిట వరంగా వారి ప్రగతికి, భరోసా దిక్సూ చిగా వికాస నిలుస్తోంద న్నారు. వికాస జిల్లా మేనేజర్ గోళ్ళ రమేష్ మాట్లాడుతూ ఈనెల మొదటి వారంలో నిర్వహించిన జాబ్ మేళాలో ఎంపికైన 20 మంది అభ్యర్థులు కంపెనీ ఉద్యోగాలలో విధులు నిర్వహిస్తున్నారని వెల్లడించారు ప్రస్తుతం ఎంపికైన అభ్యర్థులు కూడా ఈ నెల 24న వ తేదీ సోమ వారం కంపెనీలో జాయిన్ కావడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాక్స్‌కాన్ కంపెనీ హెచ్ఆర్.శ్రీకాంత్, వారి బృంద సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పి-4 కు జిల్లా నుంచి 280 మంది ..

ప్రభుత్వ, దాతల, ప్రజల భాగస్వామ్య పథకమైన పి4 కార్యక్రమానికి కోనసీమ జిల్లా నుండి 280 మంది లబ్ధిదారు లను ఉగాది రోజున అమ రావతి పంపనున్నట్లు కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె విజయా నంద్ జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి పి4 కార్యక్రమాల సన్నద్ధతపై సమీక్షించారు. ఈ కార్య క్రమంలో జెసి టి.నిషాంతి, డిఆర్ఒ రాజకుమారి తదితరులు పాల్గొ న్నారు.

నియామక పత్రాలు అందజేస్తున్న కలెక్టర్ మహేష్ కుమార్

అధికారులతో ఎంఎల్ఎ సమీక్ష

ప్రజాశక్తి - కొత్తపేట

గ్రామాల అభివృద్ధిపై కొత్తపేట ఎంఎల్ఎ బండారు సత్యానందరావు గురువారం వాడపాలెం కార్యాలయం వద్ద మండలాభివృద్ధి అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. కొత్తపేట, రావులపాలెం, ఆత్రేయపురం, ఆలమూరు మండలాల అభివృద్ధి అధికారులు పాల్గొన్న ఈ సమావేశంలో గ్రామాలను పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంఎల్ఎ ఆదేశించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్య లేకుండా చూసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరిగతిన పూర్తి చేయాలన్నారు.

అచ్చెన్నాయుడును కలసిన శ్రీనివాసరావు

ఎఎంసి ఛైర్మన్‌గా నియమించాలని వినతి

ప్రజాశక్తి - అంబాజీపేట

నామినేటెడ్ పదవుల భర్తీలో భాగంగా అంబాజీపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా తనను నియమించాలని మంత్రి కింజరపు అచ్చెన్నాయుడుకురాష్ట్ర ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి పెదపూడి శ్రీనివాసరావు విన్నవించారు. అచ్చెన్నాయుడును గురువారం విజయవాడలో వారి నివాసంలో కలిసినట్లు శ్రీనివాసరావు తెలిపారు. పార్టీ కోసం అహర్నిశలు కష్టపడిన తనకు తగిన గుర్తింపు ఇవ్వాలని కోరారు.

మండల స్థాయి శిక్షణా కార్యక్రమం

ప్రజాశక్తి - రావులపాలెం

2025-26 ఎస్‌హెచ్‌జి సభ్యులకు వార్షిక అప్పులు, జీవనోపాదుల ప్రణాళిక తయారీపై గురువారం మండల స్థాయి శిక్షణా మండల మహిళా సమాఖ్య కార్యాలయం లో నిర్వహించారు. శిక్షణా కార్యమాన్ని రాష్ట్ర పర్యవేక్షకులు సెర్ప్ డైరెక్టర్ బి.శ్రీనివాసులు హెచ్‌డి(మానవ అభివృద్ధి విభాగం) సందర్శించారు. ఈ కార్యక్రమంలో జిల్లా హెచ్‌డి యాంకర్ పర్సన్, ఎమ్వీఎల్ కుమారి, ఎపిఎమ్ అలివేలు మంగమ్మ , సిసి విజయ్, విఒఎలు, ఎన్యుమినేటర్స్ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



ఎన్నికలు ప్రశాంతం

కాట్రేనికోన ఎంపిపిగా ఎన్నికైన కోలాటి సత్యవతికి ధ్రువీకరణ పత్రం అందిస్తున్న అధికారులు

ప్రజాశక్తి - యంత్రాంగం

జిల్లాలో పలు చోట్ల గురువారం నిర్వ:హించిన ఎంపిపి, ఉప సర్పంచ్‌ల ఎ న్నికలు ప్రశాంతంగా జరిగాయి. ఎన్నికైన వారికి పలువురు అభినందనలు తెలిపారు.

కాట్రేనికోన: కాట్రేనికోన మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలిగా వైసిపికి చెందిన పల్లం-2 ఎంపిటిసి సభ్యురాలు కోలాటి సత్యవతి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కె.వెంకటరావు తెలిపారు. ఎంపిపి పాలెపు లక్ష్మి అనారోగ్యంతో మృతిచెందడంతో ఈ ఎన్నిక జరిగింది. ఎంపిపిగా సత్యవతిని గద్దనాపల్లి కుప్పగుంట ఎంపిటిసిసభ్యురాలు మోత రామలక్ష్మి ప్రతిపాదించగా దొంతుకూరు ఎంపిటిసి సభ్యురాలు రేవు సత్యవతి బలపరచడంతో ఎన్నికైనట్లు ఎంపిడిఒ వెంకటాచలం తెలిపారు. మండలంలో మొత్తం 21 మంది ఎంపిటిసి సభ్యులు ఉండగా ఎంపిపి మృతిచెందగా, ఒక ఎంపిటిసి సభ్యుడు రాజీనామా చేయడంతో ప్రస్తుతం 19 మంది ఎంపిటిసిలు గా కొనసాగుతున్నారు. వీరిలో 16 మంది వైసిపికి చెందిన వారు కాగా, మిగిలిన ముగ్గురు టిడిపికి చెందినవారు. టిడిపి బలం లేకపోవడంతో వారు ఎన్నికలో పాల్గొనలేదు .వైసిపి నుండి కూడా ఇద్దరు ఎంపిటిసి సభ్యులు సాన బోయిన నాగేశ్వరరావు, మట్టపర్తి గంగాభవానిలు గైర్హాజరయ్యారు. దీనితో మిగిలిన 13 మంది ఎంపిటిసి సభ్యులు కోలాటి సత్యవతిని చేతులెత్తడం ద్వారా ఎంపిపిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపిపిని ముమ్మిడివరం మాజీ ఎంఎల్ఎ పొన్నాడ సతీష్ కుమార్, పితాని బాలకృష్ణ, జడ్‌పిటిసి సభ్యులు నేల కిషోర్ కుమార్, మండల పార్టీ కన్వీనర్ నల్ల నర్సింహమూర్తి, వందలాది మంది కార్యకర్తలు, నాయకులు అభినందించారు.

కొత్తపేట: కొత్తపేట గ్రామ పంచాయితీ ఉప సర్పంచ్ గా విళ్ల మారుతీ ప్రసాద్ ను కార్యవర్గ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం స్థానిక పంచాయతీ కార్యాలయ ఆవరణలో సర్పంచ్ మూసి విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా స్థానిక ఎంఎల్ఎ బండారు సత్యానందరావు పాల్గొని మారుతి ప్రసాద్‌ను అభినందించారు. ఈ కార్యక్రమంలో కంఠంశెట్టి శ్రీనివాస్, బూసి భాస్కరరావు, బండారు బుల్లితాత, మిద్దే ఆదినారాయణ, ధరణాల రామకృష్ణ, బీర ఇస్సాక్, వాసంశెట్టి సత్యనారాయణ, పంచాయతీ పాలకవర్గం, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పులిదిండి ఉప సర్పంచ్ గా శ్రీనివాసరావు ఎన్నిక

ఆత్రేయపురం: మండల పరిధిలోని పులిదిండి గ్రామ ఉప సర్పంచ్ రాజీనామాతో ఉప ఎన్నికల జరగనున్న నేపథ్యంలో పంచాయతీ ఉప ఎన్నిక అనివార్యం అయ్యింది. గతంలో సర్పంచ్, ఉప సర్పంచ్ రెండింటిని వైసిపి కైవసం చేసుకుంది అప్పుడు ఉప సర్పంచ్ పదవి చిన్నం బేబీ, మావుళ్ళ శ్రీనివాస్ రావు అను ఇరువురికి కావాలని పట్టుబట్టడంతో జెంటిల్మెన్ ఒప్పందం ప్రకారం మొదటి రెండున్నర సంవత్సరాలు చిన్నం బేబీ తదుపరి రెండున్నర సంవత్సరాలు మావుళ్ల శ్రీనివాసరావు కి ఒప్పందం చేశారు. అనుకున్న ఒప్పందం ప్రకారం చిన్నం బేబీ పదవీకాలం పూర్తి కావడంతో ఆమె పదవికి రాజీనామా చేశారు. ఉప ఎన్నికల నేపథ్యంలో ఈ పదవి ఇదే పార్టీ వార్డు మెంబర్ అయినటువంటి మావుళ్ళ శ్రీనివాస్ కి ఒప్పందం ప్రకారం ఇవ్వాలి గనుక గురువారం ఉదయం ఎన్నికలు కావడంతో వైసిపికి చెందిన కనుమూరి సూర్య సుందర సీతకుమారి ఇంటి వద్ద ఆ పార్టీ నాయకులు వార్డు మెంబెర్స్ సమావేశం ఏర్పాటు చేసుకున్నార. మావుళ్ళ శ్రీనివాసరావు నూ ఉప సర్పంచ్ గా ఎన్నుకున్నారు. గ్రామపంచాయతీకి వెళ్లి నామినేషన్ ప్రక్రియ పూర్తి చేసుకున్నారు. తర్వాత శ్రీనివాసరావును టిడిపి పెద్దలు మభ్యపెట్టి టిడిపి కండువాను మావుళ్ళ శ్రీనివాసరావుకు కప్పి టిడిపి ఉప సర్పంచ్‌గా ప్రకటించారు

కొత్తపేట గ్రామ పంచాయతీ ఉప సర్పంచ్‌గా ఎన్నికైన విళ్ల మారుతీ ప్రసాద్‌కు ఎంఎల్ఎ అభినందనలు

సమస్యల పరిష్కారానికి కృషి చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ దేవ వరప్రసాద్

ప్రజాశక్తి - రాజోలు

గ్రామాల్లో నెలకొన్న సమస్యలను మండలస్థాయి అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయాలని ఎంఎల్ఎ దేవ వరప్రసాద్ ప్రజాప్రతినిధులకు, అధికారులకు సూచించారు. రాజోలు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కేతా శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమా వేశానికి ఎంఎల్ఎ వరప్రసాద్ ముఖ్య అతిథిగా హజరయ్యా రు. ఎంఎల్ఎ మాట్లాడుతూ పంచా యతీలలో వీధిదీపాల నిర్వాహణ సక్రమంగా ఉండాలన్నారు. జలజీవన్ మిషన్ పథకం కింద వాటర్‌ట్యాంకులు నిర్మించామని వేసవిలో రాజోలు మండలంలో ఎలాంటి నీటి ఎద్దడి లేకూండా చూడాలన్నారు. వేసవి సమీపిస్తున్న తరుణంలో తాగునీటి సమ స్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపడుతూ, ప్రతి ఇంటికి శుద్ధమైన తాగునీటిని అందించాలని పంచాయితీ కార్యదర్శు లకు సూచించారు.మండల అభివృద్ధికి అందరూ కలసికట్టుగా పనిచేయాలన్నారు. తాగునీరు, పరిసరాల పరిశుభ్రత బాధ్యత పంచాయతీ కార్య దర్శులదేనని అన్నారు. గ్రామాల లోని సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తిస్తూ, వాటిని తక్షణం పరిష్కరించడానికి అధికారులు, ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. అనంతరం ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. సమావేశంలో డెల్టా ఛైర్మన్ గుబ్బల శ్రీనువాస్, జడ్‌పిటిసి మట్టా శైలజా, వైస్ ఎంపిపిలు పొలమూరి శ్యాంబాబు, ఆనంద రావు, ఎంపిడిఒ రాంబాబు, తహశీల్దార్ ఎన్ఎస్ఎస్. ప్రసాద్, డిసి పినిశెట్టి బుజ్జి, వివిధ పంచాయతీ సర్పంచ్‌లు, ఎంపిటిసి సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

అనాథ శవానికి అంత్యక్రియలు

ప్రజాశక్తి - అంబాజీపేట

పుల్లేటికుర్రు చినలంక రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి చెందింది. మహిళ మృతదేహానికి నాగాబత్తుల సాహెబ్ ఛారిటబుల్ ట్రస్ట్ ఛైర్మన్ నాగాబత్తుల వెంకట సుబ్బారావు ఆధ్వర్యంలో గురువారం అంత్యక్రియలు నిర్వహించారు. గుర్తు తెలియని వాహనం ఢీ కొని మృతి చెందిన సంఘటన సోమవారం జరిగింది. మృతురాలికి కుటుంబ సభ్యులు ఎవ్వరూ లేకపోవడంతో పుల్లేటికుర్రు సర్పంచ్ జల్లి బాలరాజు, వార్డు సభ్యులు యలమంచిలి బుచ్చిబాబు, టిడిపి నాయకులు సత్యాల కొండలరావు, నాగాబత్తుల మధుబాబు, సహకరించి ప్రత్యేక వాహనంలో మృతదేహాన్ని శ్మశాన వాటికకు తరలించారు.పోలిసులు పాల్గొన్నారు.

అంత్యక్రియలు చేస్తున్న నాగాబత్తు సుబ్బారావు తదితరులు

రైతులకు ఉచితంగా మందును అందజేస్తున్న ఎఒ రమేష్ కుమార్

మేలైన వ్యవసాయ పద్ధతులతో అధిక దిగుబడి

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మేలైన వ్యవసాయ పద్ధతులు అవలంబించడం ద్వారా రైతులు అధిక పంట దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి కెవిఎన్ రమేష్ కుమార్ అన్నారు. గురువారం నల్లూరు లో మేలైన వ్యవసాయ పద్ధతుల పై ఆయన ఆధ్వర్యంలో పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతం వరి సాగులో రైతులు ఎదురుకుంటున్న పాము పొడ తెగులు గూర్చి, వాటి నివారణ చర్యలు, తీసుకోవలసిన జాగ్రత్తల పై వివరించారు. రబీ లో వేసవి ఆపరాల పంట యొక్క ప్రయోజనాలు, పిఎండిఎస్ (ప్రిమాన్సూన్ డ్రై సోయింగ్) పై అవగాహనా కల్పించారు. బృంద విన్యాసం లో భాగంగా రైతులకు 7అప్ గేమ్ , వాటర్ ప్రిడెక్టర్ గేమ్, ఆడించి ఆ గేమ్స్ యొక్క ఉద్దేశాన్ని గూర్చి తెలిపారు. గ్యాప్ పొలం బడి సంధాన కర్త అయిన పిల్లి గోవిందుకు 100 శాతం రాయితీపై సూడోమోనస్ తెగులు మందు, పోటాష్ రిలీజింగ్ బాక్టీరియా , కెఆర్‌బి ఉచితంగా అందజేశారు. ఈ పొలంబడి కార్యక్రమంలో గుత్తుల విష్ణు, పంపన సత్యనారాయణ, పెంకే రామకృష్ణ, గ్రామ వ్యవసాయ సహాయకురాలు బి.యామిని దేవి, రైతులు పాల్గొన్నారు.

పిల్లలపై తల్లిదండ్రులు శ్రద్ధ వహించాలి

ప్రజాశక్తి - రావులపాలెం

పిల్లల పట్ల తల్లిదండ్రులు శ్రద్ధ వహించి జాగ్రత్తలు తీసుకోవాలని కొత్తపేట డిఎస్‌పి సుంకర మురళీ మోహన్ అన్నారు. గురువారం మండలం పరిధి ఈతకోట జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు తల్లిదండ్రులకు ఏర్పాటు చేసిన అవగాహనా సదస్సుకు డిఎస్‌పి మురళీ మోహన్ ముఖ్యఅతిథులుగా హాజర య్యారు. ఈ సందర్భంగా డియస్పీ మాట్లాడుతూ ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. విద్యార్థులు జీవితాలు బాగుండాలని కోరుకునే తల్లీ తండ్రులు ఉపాధ్యాయల మాటలను గౌరవించాలన్నారు. చిన్న వయసులో వారికి మోటార్ బైకులు ఇవ్వరాదన్నారు. ఈ కార్యక్రమంలో రావులపాలెం టౌన్ సిఐ. ఎమ్.శేఖర్ బాబు, ఎస్ఐ యన్‌రాము, గ్రామ పంచాయతీ కార్యదర్శి మాడుగుల సుందర రామలక్ష్మణ శర్మ,, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కెవి.కృష్ణారెడ్డి, పాఠశాల ఛైర్మన్ పిప్పర రమేష్, గ్రామ పెద్దలు. మహిళలు తదితరులు పాల్గొన్నారు.

సదస్సులో పాల్గొన్న కొత్తపేట డిఎస్‌పి

ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం -2

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

చిన్న కోరిమిల్లి గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో నవోదయం2.0 కార్యక్రమంలో భాగంగా నాటు సారాయి నిర్మూలన, నియంత్రణపై నిర్వహించిన అవగాహనా సదస్సు గురువారం నిర్వహించారు. జిల్లా డిపిఇఒ ఎస్‌కెడివి.ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామంలో ఎక్కడైనా నాటు సారా తయారు చేసినట్లయితే టోల్ ఫ్రీ నెంబర్ 14405 నెంబర్ కు తెలియజేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆచంట సత్యనారాయణ, అధికారులు పాల్గొన్నారు.

ఆర్ఐను సత్కరిస్తున్న ఛైర్మన్, సభ్యులు

పన్నుల వసూళ్లలో ఆర్ఐ కృషి అభినందనీయం

ప్రజాశక్తి -ముమ్మిడివరం

గృహ, గృహేతర పన్నులు వసూళ్లలో నగర పంచాయతీకి అత్యధిక వసూళ్లు సాధించడంలో ఆర్ఐ కృషి అభినందనీయమని ముమ్మిడివరం నగర పంచాయతీ ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ కొనియాడారు. వార్షిక పన్నులు వసూళ్లలో నగర పంచాయతీ రాష్ట్రంలో 8వ స్థానంలో నిలిచిందని, అలాగే జిల్లాలో మొదటి స్థానంలో నిలిచేలా కృషి చేసిన ఆర్ఐ భాస్కర రావు ను గురువారం నగర పంచాయతీ కౌన్సిల్ సమావేశంలో కమిషనర్ రవివర్మ, ఛైర్మన్ ప్రవీణ్ కుమార్ ఘనంగా సత్కరించారు. భాస్కర రావు మాట్లాడుతూ గృహ మరియు గృహేతర పన్నుల ద్వారా నగర పంచాయతీకి రూ.కోటి 70 లక్షల ఆదాయం సమకూరవలసి ఉండగా, ఇప్పటికే కోటి 30 లక్షలరూపాయలు వసూళ్లు చేసినట్లు పేర్కొన్నారు.దీనికి కమిషనర్ రవి వర్మ, ఇతర సిబ్బంది సహాయ సహకారంతో వసూళ్లు చేశామన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ల మేనేజర్ నూకరాజు, టిపిఒ రాజేష్ బాబు, మెప్మా సిఎం ఎం భాస్కర్ తో పాటు వార్డు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

భూమి పూజ చేస్తున్న పిల్లి సూర్యప్రకాష్

డ్రెయినేజీ నిర్మాణానికి భూమిపూజ

ప్రజాశక్తి - కె.గంగవరం

తామరపల్లి గ్రామం లో ఎంపీ నిధులు రూ.10 లక్షలతో డ్రెయినేజీ నిర్మించనున్నారు. ఈ నిర్మాణానికి నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జి పిల్లి సూర్య ప్రకాష్ భూమి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎప్పటి నుంచో డ్రెయినేజీ సమస్య ఉంద న్నారు. రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాస్ చంద్రబోస్ దీనికి రూ. 10 లక్షలు మంజూరు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గంగవరం మండల కన్వీనర్ పెట్ట శ్రీనువాస్, ఎంపిపి పంపన నాగమణి సుబ్బారావు, తామరపల్లి సర్పంచ్ తోకల మంగ, శ్రీనువాస్, వైస్ సర్పంచ్ నెక్కంటి వీరభద్రం, కూళ్ల సర్పంచ్ చిల్లి నాగేశ్వరరావు, పాణింగపల్లి సర్పంచ్ చీకట్ల సునిత గోపాలం, ఎంపిటిసి సభ్యులు నీతిపూడి మధుబాల వెంకటరావు, కోట సర్పంచ్ మల్లిడి వెంకటరావు, వైసిపి నాయకులు చిటూరి చిన్ని , మెడిశెట్టి గోవిందరాజు, జంగం సత్తిబాబు, యెంటపల్లి నాని,దేవపాటి రాంబాబు, మెడిశెట్టి దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

అట్టుడికిన కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - ముమ్మిడివరం

మహిళా కౌన్సిల్ సభ్యురాలిని అవమానించే విధంగా టౌన్ ప్లానింగ్ అధికారుల వ్యవహరించిన తీరుపై కౌన్సిల్ సమావేశం అట్టుడికింది. నగర పంచాయతీ కౌన్సిల్ హాలు నందు గురువారం ఛైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. అజెండాలోని అంశాలను ప్రవేశ పెట్టక ముందే బాధిత కౌన్సిల్ సభ్యురాలు, వైస్ ఛైర్-పర్సన్ నైన తన పట్ల టౌన్ ప్లానింగ్ అధికారులు వ్యవహరించిన తీరును వివరించి కన్నీరు పెట్టుకున్నారు. దీనిపై సంబంధిత అధికారులు క్షమాపణ చెప్పాలని పట్టుబట్టడంతో ఆమెకు ఛైర్మన్, అధికార ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు మద్దతుగా నిలిచి టౌన్ ప్లానింగ్ అధికారిని నిలదీశారు. దీనిపై స్పందించిన కమిషనర్ అధికారుల పక్షాన తాను క్షమాపణలు చెబుతున్నానని హామీనివ్వడంతో వివాదం సద్దుమణిగింది. అనంతరం రాబోవు వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అనధికార కుళాయి కనెక్షన్లను గుర్తించి వాటికి పెనాల్టీ విధించడం ద్వారా క్రమబద్ధికరించే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మారుమూల ప్రాంతాలకు సైతం తాగునీరు సక్రమంగా సరఫరా చేసే విధంగా యంత్రాంగం చర్యలు వేగవంతం చేయాలని సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. ఈ సందర్భంగా కమిషనర్ రాబోవు కాలంలో తాగునీటి సమస్యను అధిగమించేందుకు శాసన సభ్యుల కృషితో ఎఐఐబి నిధులతో మంచినీటి ప్రాజెక్టుకు అవసరమైన సుమారు మూడున్నర ఎకరాల స్థల సేకరణ చేశామని, దీనిలో అర ఎకరంలో విద్యుత్ సబ్ స్టేషన్, మూడు ఎకరాల విస్తీర్ణంలో పంపుహౌస్ పనులు పూర్తయితే స్వచ్ఛమైన తాగునీటికి ఏవిధమైన ఇబ్బందులు ఉండవని వివరించారు. వార్డులలో జరిగే అభివృద్ధి పనులు సమాచారాన్ని వార్డు కౌన్సిలర్ లకు తెలపకపోవడం, కౌన్సిలర్లను కేవలం సంతకాలకే పరిమితం చేస్తున్నారని 17వ వార్డు కౌన్సిలర్ బొంతు సత్య శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. అధ్వానంగా ఉన్న ముమ్మిడివరం-అయినాపురం, కాట్రేనికోన వెళ్లే ఆర్అండ్‌బి రోడ్డు పై రాకపోకలు చేయలేక ప్రజలు అవస్థలు పడుతున్నారని, రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించాలని సిఎం, డిప్యూటీ సీఎం ల దష్టికి తీసుకువెళ్లి నిధుల మంజూరు కొరకు ఎంఎల్ఎ సుబ్బరాజు తీవ్రంగా కషి చేస్తున్నారన్నారు. శివారు ప్రాంతాలకు సైతం సాగునీరు అందించేందుకు సాగునీటి సంఘాలు పని చేస్తున్నాయని వివరించారు. ఫ్లోర్ లీడర్ ములపర్తి బాలకృష్ణ మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి పట్టణ పేదరిక నిర్మూలన సంస్థలో అర్హత కలిగిన గ్రూపులకు లోన్ మంజూరు చేసేందుకు ఒక్కొక్క గ్రూప్ నుంచి రూ.1500- రూ.2000 వేలు వరకు అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారని, దీనిపై విచారణ చేపట్టి బాధ్యులైన వారిపై చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్తానని హెచ్చరించారు. సమావేశంలో కౌన్సిలర్లు, కమిషనర్ రవి వర్మ, మేనేజర్ నూకరాజు వివిధ శాఖల అధికారులు తది తరులు పాల్గొన్నారు.

నగరం పంచాయతీ కౌన్సిల్ సమావేశం

నేరాలు ఘోరాలు

పేకాడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి - కాట్రేనికోన

స్థానిక మార్కెట్ యార్డ్ సమీపంలో పేకాడుతున్న అయిదుగురు వ్యక్తులను గురువారం పోలీసులు అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి రూ.1310 స్వాధీనం చేసుకున్నారు. మండలంలో ఎక్కడైనా పేకాట ఆడితే సహించేది లేదని ఎస్ఐ అవినాష్ హెచ్చరించారు.

పురుగు మందు తాగిన వృద్ధుడు మృతి

ప్రజాశక్తి - ఆత్రేయపురం

అనారోగ్యంతో బాధపడుతూ మనస్తాపంతో ఈ నెల 26న వృద్ధుడు పురుగుల మందు తాగాడు. అతను చికిత్స పొందుతూ రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రిలో మృతి చెందాడు. గురువారం పోలీసు వివరాలు ప్రకారం వసంతవాడ గ్రామానికి చెందిన దిడ్ల సత్తియ్య(76) ఇంటి వద్దనే తన భార్యతో ఉంటున్నాడు. ఈ మధ్యకాలంలో సత్తియ్య మతిస్థిమితం సరిగ్గా లేకుండా, అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో మనస్థాపం చెందిన అతను బుధవారం పురుగుల మందు తాగాడు. వెంటనే అతనిని రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తీసుకువెళ్లగా పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ బుధవారం అర్ధరాత్రి మృతి చెందాడు. ఆసుపత్రి నుంచి వచ్చిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ ఎస్.రాము గురువారం తెలిపారు.

ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-రౌతులపూడి

రాజవరం నుంచి గంగవరం వెళ్లే రహదారిలో గురువారం ట్రాక్టర్ కింద పడి వ్యక్తి మృతి చెందాడు. రాజవరం గ్రామానికి చెందిన దార్ల వీరాచార్యులు (66) సైకిల్‌పై వస్తుండగా ట్రాక్టర్ వెనుక భాగంలో పడి అక్కడికి అక్కడే మృతి చెందాడు. ఆయనకు భార్య ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వడ్రంగి పని చేస్తూ కుటుంబానికి జీవనాధారం కల్పిస్తున్న కుటుంబ పెద్దను కోల్పోవడంతో ఆయన కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరయ్యారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గర్భిణి ఆత్మహత్యపై కేసు నమోదు

ప్రజాశక్తి - తాళ్లరేవు

జి.వేమవరంలో గర్భిణి గండి ప్రవల్లిక ఆత్మహత్య ఘటనలో వేధింపుల కేసుగా నమోదు చేసినట్లు కోరంగి ఎస్ఐ పి.సత్యనారాయణ తెలిపారు. అత్త, భర్త వేధింపుల వల్ల తన కుమార్తె మరణించిందని ప్రవల్లిక తండ్రి సలాది సత్యనారాయణ చేసిన ఫిర్యాదు మేరకు వేధింపులు కేసుగా నమోదు చేశామన్నారు.

రోడ్డు ప్రమాదంలో మహిళకు గాయాలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక మున్సిపల్ సెంటర్‌లో గురువారం బస్సు ముందు చక్రం ఒక మహిళ కాలు మీదుగా వెళ్లడంతో ఆ మహిళ తీవ్రంగా గాయపడింది. కాకినాడ నుంచి వస్తున్న బస్సు పెద్దాపురం బస్టాండ్‌లోకి వెడుతుండగా అదే సమయంలో నడుచుకుంటూ వెళుతున్న మహిళ పాదం మీదుగా బస్సు ముందు చక్రం వెళ్లడంతో మహిళ గాయపడింది. వెంటనే చుట్టుపక్కల వారు ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు.

వెంకన్న హుండీ ఆదాయం రూ.1.23 కోట్లు

ప్రజాశక్తి - ఆత్రేయపురం

వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి హుండీ ఆదాయాన్ని గురువారం ఆలయ ముఖ మండపంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ తనిఖీ అధికారి టివిఎస్ఆర్.ప్రసాద్ పర్యవేక్షణలో 31 రోజులు గాను లెక్కించారు. హుండీల లెక్కింపులో రూ.1,23,25,672 నగదు, 10 గ్రాములు బంగారం 1 కేజీ 925 గ్రాములు వెండి, 20 విదేశీ కరెన్సీ నోట్లు వచ్చాయి అలాగే శ్రీ విశ్వేశ్వర స్వామి వారి ఆలయ హుండీ ఆదాయం రూ.2,99,299 సమకూరినట్లు ఆలయ డిసి నల్లం సూర్య చక్రధర్ రావు తెలిపారు.. ఈ కార్యక్రమంలో పలు దేవాలయాల కార్యనిర్వహణ అధికారులు బి.కిరణ్, బి.నరేంద్ర, ఆలయ మాజీ ఛైర్మన్ కరుటూరి నరసింహారావు, ఉప సర్పంచ్ పోచిరాజు బాబూరావు, మండల టిడిపి అధ్యక్షులు ముదునూరు వెంకటరాజు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బాలబాలాజీ నిత్యాన్నదానానికి రూ. 10 వేల విరాళం

ప్రజాశక్తి -మామిడికుదురు

పొన్నమండ వాసులు అల్లూరి దిలీప్ కుమార్, స్వాతి దంపతులు గురువారం బాల బాలాజీ స్వామి దర్శించుకున్నారు. అనంతరం ఆలయములో నిర్వహించే శాశ్వత నిత్యాన్నదాన ట్రస్ట్‌కు రూ.పదివేల విరాళాన్ని వారు అందజేశారని ఆలయ సహాయ కమిషనర్ ఎం సత్యనారాయణ రాజు తెలిపారు దాత దంపతులకు ఆలయ అర్చకులు వేద ఆశీర్వాదం అందచేసి శేషవస్త్రంతో సత్కరించి స్వామి వారి చిత్రపటం అందజేశారు.

1 నుంచి పాఠశాలల ఎన్‌రోల్‌మెంట్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ర్థులను నమోదు పెంచేందుకు యుటిఎఫ్ కార్యచరణ అమలు చేయబోతుందని ఆ సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకట ేశ్వర్లు తెలిపారు. యుటిఎఫ్ ఆఫీస్ బేరర్ల సమావేశం గురువారం రాజమహేంద్ర వరం యుటిఎఫ్ కార్యాల యంలో ఉపాధ్యక్షులు విజయగౌరి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యుటిఎఫ్ నేతృత్వంలో ఏప్రిల్ ఒకటి నుంచి 15వ తేదీ వరకు ఉపాధ్యాయులంతా ఆయా పాఠశాలల ఆవాస ప్రాంతాల్లో ఎన్‌రోల్‌మెంట్ క్యాంప్ నిర్వహించాలన్నారు. ఊరి బడిని నిలబెట్టేందుకు ఉపాధ్యాయులంతా నడుం కట్టాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలపనై విద్యార్థుల తల్లిదండ్రులకు నమ్మకం కలిగించాలన్నారు. ఉపాధ్యాయులు నిత్య విద్యార్థుల్లా ఉంటూ కొత్త పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. అందుకోసం కొత్త పుస్తకాలు చదవాలని పిలుపునిచ్చారు.

ప్రవీణ్ మృతిపై సమగ్ర విచారణ చేయాలి

ప్రజాశక్తి - యంత్రాంగం

పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై సమగ్ర విచారణ చేయాలని పలువురు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా నిరసన ర్యాలీలు గురువారం నిర్వహించారు.

కొత్తపేట: అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణానికి సంతాపంగా సిడబ్ల్యుఎస్, ఇవాంజికల్ ప్రేయర్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో కొత్తపేట మండలం పాస్టర్స్, క్రైస్తవులు సుమారు 300 మందితో శాంతియూత ర్యాలీ చేపట్టారు. స్థానిక కమ్మిరెడ్డి పాలెం నుండి పాత బస్టాండ్ వరకు కొవ్వొత్తుల నినాదాలు చేస్తూ ర్యాలీ చేశారు పలువురు మాట్లాడుతూ ప్రవీణ్ మృతి పై అధికారులు నిష్పక్షపాతంగా దర్యాప్తు చేయాలన్నారు. కార్యక్రమంలో బిషప్ అడపా ప్రసాద్, బిషప్ జి.అబేద్నెగో, బిషప్ చిరంజీవి రాజు, ఎమ్.వడ్డీయ్య స్పర్జన్, పాస్టర్ రాబార్ట్ పల్లవ్, రెవరెండ్ విజయ్ కుమార్, సంఘ విశ్వాసులు పాల్గొన్నారు. **ఉప్పలగుప్తం.** పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నందున పూర్తిస్థాయి లో దర్యాప్తు జరిపి వాస్తవాలు ఏమిటో నిగ్గుతేల్చాలని అమలాపురం నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు, గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు డిమాండ్ చేశారు. గురువారం రమణారావు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ పాస్టర్ ప్రవీణ్ మరణం ప్రమాదమని కొందరు, అనుమాస్పదంగా ఉందని మరికొందరు పేర్కొంటున్న నేపథ్యంలో వాస్తవాలేమిటో పోలీసులు సమగ్ర విచారణ చేపట్టాలని ఆయన కోరారు.. పాస్టర్ ప్రవీణ్ కుటుంబ సభ్యులకు రమణారావు తన ప్రగాఢ సంతాపాన్ని సానుభూతిని తెలిపారు. **రాజోలు** పాస్టర్ ప్రవీణ్ పగడాల మరణం ప్రజాస్వామ్య వాదులను తీవ్రంగా కలచివేసిందని దళిత చైతన్య వేదిక నాయకులు అన్నారు. రాజోలు తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో పాస్టర్ ప్రవీణ్ పగడాల మతి పట్ల దళిత చైతన్య వేదిక నాయకులు గురువారం నిరసన వ్యక్తం చేశారు. ప్రవీణ్ పగడాల అనుమానాస్పద మరణంపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఐడి పోలీస్ చేత న్యాయ విచారణ జరిపించాలని డిమాండ్ చేస్తూ రాజోలు తాసీల్దార్ ఎస్ఎస్ఎస్ ప్రసాద్ కు మెమెరాండం అందించారు. కార్యక్రమంలో దళిత చైతన్య వేదిక వ్యవస్థాపకులు బత్తుల మురళీకృష్ణ, దళిత చైతన్య వేదిక నాయకులు మట్టా సురేష్ కుమార్, విప్పర్తి సాయిబాబు, జిల్లెళ్ళ వినోద్, దీపాటి శివప్రసాద్, చిలకపాటి శ్రీధర్, చింతా శ్రీనివాస్, లిఖితపూడి బుజ్జి, మందపాటి మధు, బొడ్డపల్లి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేటలో శాంతియుత ర్యాలీ

నవోదయకు విద్యార్థుల ఎంపిక

ప్రజాశక్తి - యంత్రాంగం

ఇటీవల విడుదలైన నవోదయ పరీక్షా ఫలితాలత్లో జిల్లాలో పలు పాఠశాలల నుంచి విద్యార్థులు ఎంపికయ్యారు. వారికి గురువారం పలువురు అభినందనలు తెలిపారు.

అమలాపురం: జవహర్ నవోదయ విద్యాలయ విడుదల చేసిన తొలి విడత ఫలితాలలో విక్టరి అకాడమి విద్యార్థులు ఎంపికైనట్లు అకాడమి ప్రిన్సిపాల్ తాడి వెంకట సురేష్ తెలిపారు. ఈదరపల్లి గౌతమి స్కూల్ విద్యార్థిని అడబాల ప్రావీణ్యశ్రీ, మాచవరం సత్యతేజ స్కూల్ విద్యార్థి నేలపూడి యోగేష్, కాజులూరు మండలం పల్లిపాలెం ఎమ్‌పిపి స్కూల్ విద్యార్థి మానుపాటి ప్రణీత్ ఎంపికైనట్లు తెలిపారు. అలాగే సోమవారం విడుదలైన గత విద్యా సంవత్సరం వెయిటింగ్ లిస్ట్ ద్వారా ఊబలంక ఎస్‌విజి స్కూల్ విద్యార్థి కడలి రోహిత్ చంద్ర ఎంపికయ్యాడని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఈరోజు విక్టరి అకాడమి లో జరిగిన అభినందన సభలో అకాడమి ఇన్‌ఛార్జి తాడి శ్రీదేవి విద్యార్థులను అభినందించారు. **ఆలమూరు:** చెముడులంక నేతాజీ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థి పోతుల కీర్తిశ్రీ నవోదయకు జరిగిన పరీక్షలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి మండల స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచి ఎంపికైనట్లు స్కూల్ కరస్పాండెంట్ తుమ్మా శ్రీనివాసరావు అన్నారు. ఈ మేరకు గురువారం మండల విద్యాశాఖ అధికారి భమిడిపాటి అప్పాజీ నేతాజీ స్కూల్ కి విచ్చేసి విద్యార్థి కీర్తిశ్రీని అభినందించారు.

మాట్లాడుతున్న సిడిపిఒ గజలక్ష్మి

ముగిసిన అంగనవాడీ శిక్షణా తరగతులు

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

మండలంలోని వల్లూరు జడ్‌పి ఉన్నత పాఠశాలలో మండపేట ఐసిడిఎస్ ప్రాజెక్టు అధికారిణి ఎ.గజలక్ష్మి ఆధ్వర్యంలో అంగనవాడి కార్యకర్తలకు ఈనెల 25న ప్రారంభమైన శిక్షణా తరగతులు గురువారం తో ముగిశాయి. ఈ సందర్భంగా గురువారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో సిడిపిఒ గజలక్ష్మి మాట్లాడుతూ చిన్నారుల విద్య, ఆరోగ్యం విషయంలో అంగనవాడీకార్యకర్తలు తగు జాగ్రత్తలు పాటిస్తూ వారిపై శ్రద్ధ వహించారన్నారు. 0-6 సంవత్సరం వయస్సు గల పిల్లలను సంరక్షించడం, ఆటపాటల ద్వారా ఈ విద్యను అందించడం, ప్రత్యేక అవసరాల పిల్లలను గుర్తించడం, తల్లిదండ్రులకు ఇవ్వడం, తదితర అంశాలపై ఆమె కార్యకర్తలకు అవగాహన కల్పించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు ఐ.మాణిక్యం, పి.వెంకటలక్ష్మి, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాల్గొన్నారు.

రైతులకు విత్తనాల పంపిణీ

ప్రజాశక్తి - కపిలేశ్వరపురం

అంగర రైతు సేవ కేంద్రం వద్ద గురువారం రైతులకు మినుముల విత్తనాలను పంపిణీ చేశారు. అమలాపురం పార్లమెంటరీ అధికార ప్రతినిధి పుచ్చల శ్రీనివాస్ చేతుల మీదుగా రైతులకు వీటిని అందజేశారు. ఈ సందర్భంగా రైతు సేవా కేంద్రం, అంగరకు 200 కేజీలు చొప్పున, పడమర ఖండ్రిక గ్రామానికి 100 కేజీలు చొప్పున రైతులకు అందుబాటులో మినుములు ఉంచినట్లు, ఎకరాకు సుమారు 12 కేజీలు చొప్పున 50 శాతం సబ్సిడీ పై కేజీ రూ.70కు అందజేయనున్నట్లు అగ్రికల్ అసిస్టెంట్ సాయి ప్రియ తెలిపారు.

రూ.2.7 కోట్లతో రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-ఏలేశ్వరం

ఏలేశ్వరం మండలం రూరల్ గ్రామాలలో సుమారు రూ.2.7 కోట్లతో బిటి, సిసి రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు ఎంపిపి గొల్లపల్లి బుజ్జి తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రత్తిపాడు ఎంఎల్ఎ వరుపుల సత్యప్రభ నియోజకవర్గ అభివృద్ధి నిధుల్లో ఈ పనులు చేపడుతున్నామన్నారు. గత ప్రభుత్వం హయాంలో అధ్వానంగా తయారైన రహదారుల నిర్మాణానికి ఈ నిధులు ఖర్చు చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో జ్యోతుల పెదబాబు, పసల సూరిబాబు, కొప్పుల బాబ్జి, సూతి బూరయ్య పాల్గొన్నారు.

108 డ్రైవర్ నిర్లక్ష్య వైఖరిపై డిఆర్‌ఒకు ఫిర్యాదు

ప్రజాశక్తి - మామిడికుదురు

108 అంబులెన్స్ డ్రైవర్ నిర్లక్ష్యంపై పెదపట్నం లంకకు చెందిన గొల్లమందల రవికుమార్ (43) గురువారం గుండెపోటుతో మృతి చెందారని బాలాజీ తో పాటు సానిక నాయకులు జిల్లా రెవెన్యూ అధికారి రాజకుమారికి ఫిర్యాదు చేశారు ఆటో నడుపుతూ కుటుంబాన్ని పోషించే జీవనోపాధి కోల్పోయి నిరాశ్రయులైన అన్నా, చెల్లెలను సాయం చేసి ఆదుకోవాలని, 108 డ్రైవర్ నిర్లక్ష్యముపై చర్య తీసుకుని కుటుంబానికి న్యాయం చేయాలని స్థానిక నాయకులు విన్నవించారు. ఫిర్యాదు అందజేసిన వారిలో ఎంపిటిసి కొమ్ముల జంగమయ్య, మాజీ సర్పంచ్ మామిడి చెట్టు శివరామ ప్రసాద్, విప్పర్తి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం

ప్రజాశక్తి - సీతానగరం

పురుషోత్తపట్నం శ్రీ సత్యసాయి తాగునీటి పథకంలో పనిచేస్తున్న సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని పర్యటక శాఖ మంత్రి కందుల దుర్గేష్, కలెక్టర్ పి.ప్రశాంతి హామీ ఇచ్చారు. గురువారం స్థానిక ఆర్ అండ్ బి అతిథిగృహంలో శ్రీ సత్యసాయి డ్రింకింగ్ వాటర్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఉద్యోగ సంఘాల ప్రతినిధులకు రెండు నెలల జీతం రూ.20 లక్షల రూపాయల చెక్కును కలెక్టర్ పి.ప్రశాంతి, రాజానగరం ఎంఎల్ఎ బత్తుల బలరామకృష్ణతో కలిసి అందించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ జీతభత్యాల సమస్య పరిష్కారం దిశగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రి ఈ విషయమై సానుకూలంగా స్పందించారన్నారు. వేసవి దృష్ట్యా తాగునీరు సరఫరాలో ఆటంకం లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.చిన్నరాముడు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ బివి.గిరి, యూనియన్ అధ్యక్షులు కట్టమూరి వీరబాబు, జనరల్ సెక్రటరీ ఉందుర్తి ఇస్సాక్ తదితరులు పాల్గొన్నారు.

వీలునామా దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామం, డోర్ నెం. 3-119/3రు కాపురస్తులు **కడియాల శ్రీనివాసకుమార్ గారి భార్య కడియాల లలితాకుమారి గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 28-6-1995 సం॥రం తేదీన నా తండ్రి గారు అయిన గుబ్బల సత్యనారాయణ గారు నాకు వ్రాయించి యిచ్చిన వీలునామా దస్తావేజు నెం. 234/1995 (SRO, కాకినాడ) ను నేను ది. 26-1-2025వ తేదీన నా సోదరుడు పెదపూడి మండలం, పెదపూడిలో గల స్కూలుకు వెళ్లి తిరిగి రామేశ్వరం గ్రామం దగ్గరకు వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున ఈ వీలునామా దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది సెల్ నెంబరుకు గాని, అడ్రసు నందు గాని తెలియజేయగలరు.

కడియాల లలితకుమారి
W/o. శ్రీనివాసకుమార్, ఇంద్రపాలెం
సెల్: 78935 73429

వీలునామా దస్తావేజు పోయినది

కాకినాడ జిల్లా, కాకినాడ రూరల్ మండలం, ఇంద్రపాలెం గ్రామం, డోర్ నెం. 3-119/3రు కాపురస్తులు **కడియాల శ్రీనివాసకుమార్ గారి భార్య కడియాల లలితాకుమారి గారు** యావన్మందికి తెలియజేయునది ఏమనగా, నా యొక్క ఆస్తికి సంబంధించి ది. 28-6-1995 సం॥రం తేదీన నా తండ్రి గారు అయిన గుబ్బల సత్యనారాయణ గారు నాకు వ్రాయించి యిచ్చిన వీలునామా దస్తావేజు నెం. 234/1995 (SRO, కాకినాడ) ను నేను ది. 26-1-2025వ తేదీన నా సోదరుడు పెదపూడి మండలం, పెదపూడిలో గల స్కూలుకు వెళ్లి తిరిగి రామేశ్వరం గ్రామం దగ్గరకు వచ్చుచుండగా మార్గ మధ్యలో పడిపోయినది. కావున ఈ వీలునామా దస్తావేజు ఎవరికైన దొరికిన ఎడల ఈ క్రింది సెల్ నెంబరుకు గాని, అడ్రసు నందు గాని తెలియజేయగలరు.

కడియాల లలితకుమారి
W/o. శ్రీనివాసకుమార్, ఇంద్రపాలెం
సెల్: 78935 73429

పాస్‌పోర్టు పోయినది

నిడదవోలు మండలం, కోరుపల్లి గ్రామం, డో.నెం. 2-27 కాపురస్తులు ఊబా రామకృష్ణ, తండ్రి: వెంకటేశ్వరరావు అను నా యొక్క పాస్‌పోర్టు నెం. **M7176857** ది. 15-03-2025న నిడదవోలు బస్టాండ్ దగ్గర నుంచి మా ఇంటికి వెళ్ళుచుండగా దారి మధ్యలో నా యొక్క పాస్‌పోర్టు పోయినది. కావున ఎవరికైనా దొరికినచో నాకు అందజేయగలరు.

ఊబా రామకృష్ణ
తండ్రి: వెంకటేశ్వరరావు
ఫోన్: 9581384870

GOVERNMENT OF ANDHRA PRADESH
APEWIDC, KAKINADA DIVISION

Tenders are invited from contractors for NIT No. 82 & 83/2024-25, Dt: 27-03-2025 in Dr. B.R. Ambedkar Konaseema District for 2 works ie., Alamuru & Ravulapalem, ranging from Rs. 17.30 Lakhs to Rs. 25.00 Lakhs.
Last date for receipt of tender Dt: 11-04-2025 upto 4.00 PM
Note: For further details can be viewed at https://tender.eprocurement.gov.in or contact 0884-2378457.

Sd/- **EXECUTIVE ENGINEER**
APEWIDC, Kakinada

తుని పురపాలక సంఘం

ఆర్ఒసి నెం. 388/2017/ఇ1 తేది.27-03-2025

"ఇ" ప్రొక్యూర్‌మెంట్ టెండరు నోటీసు

తుని పురపాలక సంఘము నందు 15వ ఆర్థిక సంఘ నిధులు నుండి 6 పనులు మరియు సాధారణ నిధుల నుండి 16 పనులు చేపట్టి పూర్తిచేయుటకు "ఇ" ప్రొక్యూర్‌మెంటు ప్లాట్‌ఫారంపై టెండరు ఆహ్వానించడమైనది. సదరు టెండరుకు సంబంధించిన ఇతర వివరములు ది. 01-04-2025 ఉదయం గం॥ 11.00 నుండి www.apeprocurement.gov.in వెబ్‌సైట్‌లో చూడగలరు.

సంప్రదించవలసిన చిరునామా : కమిషనరు, తుని మున్సిపాలిటీ, ఫోన్ నెం. 9849905806, 9849919375, 08854-253506, e-mail: tunimunicipality@gmail.com

సం/- **ఎ.వెంకటరావు**
కమిషనరు, తుని పురపాలక సంఘం

గ్రామపంచాయతీ కార్యాలయం, పోతవరం

టెండరు నోటీసు

రి.క. నెం.8/2025 తేది.25-03-2025

డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, పి.గన్నవరం మండలం, పోతవరం గ్రామపంచాయతీకి 2025-26 సం॥మునకు ఈ దిగువ షెడ్యూలు దాఖలా సామాన్లు సరఫరా చేయుటకు గాను టెండర్లు కోరబడుచున్నవి. సదరు టెండర్లు ది. 29-03-2025 సం॥ము తేదీ శనివారం మధ్యాహ్నం 12.00 గంటల వరకు పోతవరం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సదరు పంచాయతీ కార్యదర్శి వారిచే గాని, వారి అనుమతి పొందిన మరియొకరిచే గాని టెండర్లు తీసుకొనబడి, సదరు సీల్డు టెండర్లు అదేరోజు మధ్యాహ్నం 3.00 గంటలకు హాజరైన టెండరుదార్ల సమక్షమున తెరువబడును. టెండరు ప్రక్రియకు సంబంధించి ఇతర విషయముల కొరకు గ్రామపంచాయతీ కార్యాలయం పనిచేయు వేళల యందు అడిగి తెలుసుకొనవచ్చును. ధరావత్తు చెల్లించని టెండర్లు స్వీకరింపబడవు.

షెడ్యూలు

వ.నెం.	సప్లయి అయిటముల వివరము	టెండరు ధరావత్తు
1	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన ముగ్గు, బ్లీచింగ్, మొ॥ ప్రజారోగ్య సామాగ్రి సప్లయి చేయుటకు	రూ. 200/-
2	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన చేతిపైపులు మరియు కుళాయి విడిభాగములు సప్లయి చేయుటకు	రూ. 200/-
3	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన వీధి దీపముల విడిభాగములు మరియు క్రొత్త ఎల్ఇడి లైట్లు సప్లయి చేయుట	రూ. 200/-
4	2025-2026 సంవత్సరమునకు గాను పోతవరం గ్రామపంచాయతీకి కావలసిన స్టేషనరీ మరియు బుక్సు ఫారములు సప్లయి చేయుటకు	రూ. 200/-
5	2025-2026 సంవత్సరమునకు గాను వీధి లైట్లు రిపేర్లు చేయుటకు	రూ. 200/-

సం/- **శ్రీ వడలి కొండయ్య**
సర్పంచ్, గ్రామపంచాయితీ, పోతవరం

సం/- **శ్రీ జి.లక్ష్మీనారాయణ,** పంచాయితీ కార్యదర్శి
గ్రామపంచాయితీ. పోతవరం

మహారాజశ్రీ 2వ అదనపు జిల్లా జడ్జి కం సెషన్స్ జడ్జి (MACT) అమలాపురం వారి కోర్టులో
M.V.O.P. No. 53/2023

Between:
విప్పర్తి శివ నాగ వీర వెంకటలక్ష్మి దుర్గాదేవి -పిటీషనరు
మరియు
అడ్డాల తరుణ్‌కుమార్ అండ్ అనదర్ -రెస్పాండెంట్స్

To:
1. అడ్డాల తరుణ్‌కుమార్, S/o. శివ మోహన్‌రావు, డో.నెం. 4-2-3, తోటవారి వీధి, సామర్లకోట, కాకినాడ జిల్లా -1వ రెస్పాండెంటు

పై నెంబరు కోర్టులో పిటీషనరు రెస్పాండెంట్లు నుండి Compensation Amount యిప్పించవలసినదిగా కోరుతూ U/S 166 MV Act 1988, R/W R-455, AP Rules 1989 (Amended Act 54/1994) క్రింద పిటీషను దాఖలు చేసినారు. సదరు 1వ రెస్పాండెంటు ఎన్ని పర్యాయములు సమన్లు పంపినను తీసుకోనందున **ది. 11-4-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** 1వ రెస్పాండెంటు పైన తెలిపిన వారి కోర్టులో స్వయంగా గాని, వకీలు వారి ద్వారా గాని హాజరు అయి ఆక్షేపణలున్న ఎడల తెలియపరచుకొనవలెను.

అబ్బిరెడ్డి సురేష్
అమలాపురం పిటిషనరు తరపు న్యాయవాది
26-3-25 అమలాపురం, సెల్:9347821928

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 13/2024

Between:
నల్లమిల్లి శివానందరెడ్డి -వాది
మరియు
జగదీష్ ప్యాకెజ్స్, రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్, కె.జగదీశ్వరరెడ్డి మరియు వగైరా -ప్రతివాదులు

To:
1వ ప్రతివాది: జగదీష్ ప్యాకెజ్స్, పార్టనర్‌షిప్ పేరా రామచంద్రాపురం, రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్: కర్రి జగదీశ్వరరెడ్డి
2వ ప్రతివాది: కర్రి జగదీశ్వరరెడ్డి, S/o. వరాహవ రెడ్డి, వయస్సు 56 సం॥లు, హిందూ, బిజినెస్, డోరు నెం. 8-239, రామిరెడ్డి నగర్, అనపర్తి విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాదులు అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది. 11-04-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వి.వి.ఆర్.సుబ్రమణ్యం
అనపర్తి అడ్వకేట్, అనపర్తి
ది.27-3-2025 సెల్: 9912946959

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 14/2024

Between:
గొలుగూరి కుమార్‌రెడ్డి -వాది
మరియు
కర్రి జగదీశ్వరరెడ్డి -ప్రతివాది

To:
1వ ప్రతివాది: కర్రి జగదీశ్వరరెడ్డి, S/o. వరాహవ రెడ్డి, వయస్సు 56 సం॥లు, హిందూ, బిజినెస్, డోరు నెం. 8-239, రామిరెడ్డి నగర్, అనపర్తి విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాది అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది. 11-04-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందు మూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వి.వి.ఆర్.సుబ్రమణ్యం
అనపర్తి అడ్వకేట్, అనపర్తి
ది.27-3-2025 సెల్: 9912946959

మహారాజశ్రీ అనపర్తి జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
O.S. No. 15/2024

Between:
కట్టా సత్యనారాయణ -వాది
మరియు
జగదీష్ ఫ్లప్ ట్రేస్ ప్యాకెజ్స్, రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్, కె.జగదీశ్వరరెడ్డి మరియు వగైరా -ప్రతివాదులు

To:
1వ ప్రతివాది: జగదీష్ ప్యాకెజ్స్, పార్టనర్‌షిప్ పేరా రామచంద్రాపురం, రిప్రజెంటెడ్ బై మేనేజింగ్ పార్టనర్: కర్రి జగదీశ్వరరెడ్డి
2వ ప్రతివాది: కర్రి జగదీశ్వరరెడ్డి, S/o. వరాహవ రెడ్డి, వయస్సు 56 సం॥లు, హిందూ, బిజినెస్, డోరు నెం. 8-239, రామిరెడ్డి నగర్, అనపర్తి విలేజ్, అనపర్తి మండలం, తూర్పుగోదావరి జిల్లా.

పై నెంబరు దావా గ్రంథంలో ప్రతివాదులు అయిన మీకు మహారాజశ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు సమన్లు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నందున మహారాజశ్రీ కోర్టు వారు మీ హాజరు నిమిత్తం పైన తెలిపిన దావా **ది. 11-04-2025 సం॥నకు వాయిదా వేసియున్నారు. కావున మీరు సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** పై కోర్టు వారి ఎదుట హాజరు కావలెను. లేనియెడల మీ పరోక్షమున తీర్మానించడమవుతుందని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వి.వి.ఆర్.సుబ్రమణ్యం
అనపర్తి అడ్వకేట్, అనపర్తి
ది.27-3-2025 సెల్: 9912946959

ప్రకటన

నా క్లయింట్ తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం, టీచర్స్ కాలనీ, శ్రీరామనగర్ పోస్ట్, డోర్ నం.17-31-9 కాపురస్థులు **యెన్నంశెట్టి లేటు అప్పలనాయుడు గారి కుమారుడు యెన్నంశెట్టి రాములు అనే రాములు నాయుడు,** వయస్సు 71 సంవత్సరములు ఇచ్చిన సంజాయిషీ ప్రకారం యావన్మందికీ తెలియజేయునది ఏమనగా,

నా క్లయింట్ వయస్సురీత్యా, వృద్ధాప్యపు సమస్యలరీత్యా, నరముల సమస్యల వలన Brain Stroke వచ్చినది. నా క్లయింట్ అనారోగ్య సమయంలో, నా క్లయింట్‌ని నమ్మించి, నిశ్శహాయుడిని చేసి, మోసం చేసి కొంతమంది ఖాళీ ప్రామిసరీ నోట్ల మీద, ఖాళీ స్టాంప్ పేపర్స్ మీద మరియు ఖాళీ Conquest పేపర్స్ మీద, ఖాళీ చెక్కుల మీద సంతకములు తీసుకున్నారని తెలియవచ్చినది. నా క్లయింటు మెరుగైన వైద్యం తీసుకున్నందున ఆరోగ్యం కుదుటపడినది. నా క్లయింట్ అనారోగ్య సమయములో చేసిన లావాదేవీలు ఏమియు చెల్లవు అని తెలియజేయుచున్నారు. ఆ సమయంలో లావాదేవీలుపై, ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో ఈ దిగువ తెలియజేసిన అడ్రస్‌కు లిఖిత పూర్వకంగా తెలియజేయవలసినదిగా తెలియజేయు చున్నాము. లేనియెడల లావాదేవీలు వచ్చు క్లెయిమ్‌లు నా క్లయింట్‌ను బైండ్ చేయవు అని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

ఎం.సూర్యమోహనరావు
అడ్వకేట్, డో.నెం.12-1-25/3
జిల్లా కోర్టు వెనుక, శేషయ్యమెట్ట
రాజమండ్రి, సెల్: 9494008816

వేలం ప్రకటన

మహారాజశ్రీ రాజమండ్రి 1వ అదనపు సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.P. 1/2024, O.S. 480/2017

Between:
చుక్కా ముత్యాలమ్మ W/o. పాండురంగ, హిందూ, వయసు.50, R/o. డో.నెం. 12-12-3గొర్రెలవారి వీధి, ఆర్యాపురం, రాజమండ్రి ...DHr
AND
1. పొట్నాల పోతురాజు, S/o, late రామయ్య, హిందువు, వయస్సు 55, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.
2. పొట్నాల సత్య శ్రీనివాసు, S/o. పోతురాజు, హిందువు, వయస్సు 35, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.
3. పొట్నాల రాజేష్, S/o. పోతురాజు, హిందువు, వయస్సు 30, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.
4. గొర్రెల లక్ష్మి, W/o. గణేష్, D/o. పొట్నాల పోతురాజు, హిందువు, వయస్సు 30, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.
5. పొట్నాల దుర్గ, D/o. పొట్నాల పోతురాజు, హిందువు, వయస్సు 25, R/o. డో.నెం. 17-18-5, కుక్కలవారి వీధి, సీతంపేట, రాజమండ్రి.
...JDrs

పై నెంబరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం JDr's తాలూకు ఈ దిగువ ఉదహరించిన షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పై కోర్టు వారి సమక్షంలో **ది. 23-4-2025వ తేదీన ఉదయం గం॥ 10.30 ని॥ల** లగాయితు బహిరంగ వేలం జరుగును. కావలసినవారు వచ్చి పాడుకొనవచ్చును. పాట షరతులు కోర్టు నజారత్ గారిని అడిగి తెలుసుకొనవచ్చును.

వేలం కాబడు ఆస్తి వివరములు

E.G.District, Rajahmundry Sub-registry, Rajamahendravaram Mandal, Rajamahendravaram Municipality, Ward No. 9 Door No. 17-18-5/1,T.S.No; 122Pold D.No;9/250. Mangalore led house and vacant site in three items they are within the following boundaries:

Item No:I.
EAST: Patnala Apparao Joint wall in between of this property between 14 feet. **SOUTH:** 3rd Item property 9-10 feet. **WEST:** Pilli Suryakantham and others property 4 feet. **NORTH:** Patnal Venkataramana's Joint wall. 9-4 feet.
In-between the following boundaries and extent of 15 Sq Yards with all easement rights.

Item No:II.
EAST: MUMMIDI PADDA RAJU'S COUMPOUND WALL 37.6 feet. **SOUTH:** CHINA PARUPALLI'S PROPERTY 2 feet. **WEST:** Some extent of PATNAL APPARAO'S PROPERTY and Item No;III. 37.6 feet. **NORTH:** MAIN ROAD. 3 feet.
In-between the following boundaries and extent of 10.4/9 Sq Yards with all easement rights.

Item No;III.
EAST: ITEM NO II 3-0 feet. **SOUTH:** CHINA PARUPALLI'S PROPERTY 19-8 feet. **WEST:** PILLI SURYAKANTHAM AND OTHERS-5.0 feet. **NORTH:** Some extent of Ist Item and Patnala Apparao's property. 19-8 feet.
In-between the following boundaries and extent of 6-2/3, Sq Yards with all easement rights.
The property situated within the above boundaries with all kinds of easementary rights etc.,

DHr విలువ : రూ. 4,00,000-00
అమీనా విలువ : రూ. 6,40,000-00
మార్కెట్ విలువ: రూ. 6,40,000-00
JDr విలువ: ఇవ్వలేదు

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
కె.ఎల్.ఆర్.ప్రకాష్, అడ్వకేట్
డో.నెం. 17-15-8/4, కృష్ణ నగర్
రాజమండ్రి సీతంపేట, రాజమండ్రి
27-03-25 సెల్: 9849474406